క్లుప్తంగా

అర్చకులను దుర్భాషలాడిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

బ్రాహ్మణ సంఘాలు డిమాండ్

నరసరావుపేట ఈస్ట్: రాష్ట్రంలో ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి ఆలయ అర్చకులపై ఇష్టానుసారంగా దుర్భాషలాడి వారి మనోభావాలను దెబ్బతీసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు వ్యవహార శైలిపై కూటమి ప్రభుత్వం విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, పల్నాడు జిల్లా సమాఖ్య, బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిత్యం దైవ కార్యక్రమాలు నిర్వహించే బ్రాహ్మణులపై ఎమ్మెల్యే హోదాలో అనుచిత వ్యాఖ్యలు చేయటం డాక్టర్ అరవిందబాబుకు తగదన్నారు. ప్రభుత్వం వెంటనే విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి



నరసరావుపేట రూరల్: భారతదేశ తొలి ఉప ప్రధానిగా, హోం మంత్రిగా, దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ జగదీష అదహళ్లి అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో వల్లభాయ్ పటేల్ జయంతిని శనివారం నిర్వహించారు. వల్లభాయ్ పటేల్ చిత్రపటం వద్ద జిల్లా ఎస్పీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం అనేక సంస్థానాలను దేశంలో విలీనం చేసి దేశ సమైఖ్యతకు పునాది వేశారని తెలిపారు. దేశ సమగ్రత, ఐక్యత, సమైఖ్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి, అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గురజాల: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గురజాల మండలం చల్లగుడిపాడు గ్రామానికి చెందిన సీహెచ్.చౌడేశ్వరరావు (37) గురజాలలోని డెకరేషన్ పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా, వెనుక నుంచి వాహనం ఢీకొంది. ప్రమాదంలో చౌడేశ్వరరావు తలకు తీవ్రగాయాలు కావడంతో ఘటనా స్థలంలోనే మృతిచెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడికి భార్య, ముగ్గురు సంతానం ఉన్నారు.

జనసేన నేతపై కేసు నమోదు

నరసరావుపేట టౌన్: అర్ధరాత్రి వరకు మద్యం విక్రయిస్తున్న దుకాణాన్ని మూసేయాలని సూచించిన హెడ్ కానిస్టేబుల్‌పై దౌర్జన్యానికి పాల్పడిన జనసేన నేతపై వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వలి శుక్రవారం రాత్రి నైట్ రౌండ్ విధుల్లో భాగంగా పల్నాడు రోడ్డుకు వెళ్లాడు. రాత్రి 11 గంటలైనా ఆర్‌కే వైన్ షాప్ తెరిచి ఉంచి మద్యం విక్రయిస్తు ఉండటాన్ని గమనించాడు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న కారణంగా రాత్రి 10 గంటల వరకే మద్యం విక్రయాలకు అనుమతి ఉందని ఇప్పటివరకు దుకాణం ఎందుకు తెరిచారని, మూసేయాలని దుకాణ నిర్వాహకుడికి సూచించారు. విషయం తెలుసుకున్న మద్యం దుకాణ యజమాని, జనసేన నేత శ్రీనివాసరావు అక్కడకు వచ్చి విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్‌తో వాగ్వాదానికి దిగాడు. దుకాణం మూయనని, ఏం చేస్తారో చేసుకోమని దురుసుగా సమాధానం చెప్పాడు. విషయం ఉన్నతాధికారులకు తెలియటంతో వారి ఆదేశాల మేరకు కేసు నమోదు చేశారు.

ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు వేగవంతం చేయాలి

జిల్లా రెవెన్యూ అధికారి షేక్ ఖాజావలి



గుంటూరు వెస్ట్: కృష్ణా–గుంటూరు ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హులైన ఉపాధ్యాయులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించి, నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.ఎస్.కె. ఖాజావలి సంబంధిత అధికారులను ఆదేశించారు. గుంటూరు జిల్లా కలెక్టరేట్ నుంచి సంబంధిత అధికారులతో శనివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు నవంబర్ 6 చివరి తేదీగా నిర్ణయించబడినందున, గడువులోగా అర్హులైన ఉపాధ్యాయులందరూ దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు సంబంధించిన అర్హతలపై ఉపాధ్యాయుల్లో అవగాహన కల్పించాలని, మండలాల వారీగా అర్హులైన ఉపాధ్యాయులను గుర్తించి, వారందరికీ సమాచారం చేరవేసి దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలని ఎంఈఓలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులకు సూచించారు.

టీడీపీ నాయకుల బరితెగింపు

- ఈదుపల్లి వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ అభ్యర్థి ప్రచార వాహనం అడ్డగింత
- ప్రచారం నిర్వహిస్తే ఆటోను తగలబెడతామంటూ పచ్చ గూండాల బెదిరింపులు

నగరం: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ టీడీపీ నాయకుల దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయి. నిబంధనలను ఉల్లంఘిస్తూ టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీ ప్రచార వాహనాన్ని అడ్డుకుని, డ్రైవర్‌ను బెదిరించారు. మైక్ పెన్ డ్రైవ్‌ను లాక్కెళ్లి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. మండలంలోని ఈదుపల్లి వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ అభ్యర్థి చింతల కౌసల్య రిటరింగ్ అధికారుల అనుమతి తీసుకుని వాహనంతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము అనుచరులు బరితెగించారు. ప్రచార వాహనమైన ఆటోను అడ్డగించి, డ్రైవర్‌ను బెదిరించారు. మైక్ పెన్‌డ్రైవ్‌ను లాక్కొని అరాచకం సృష్టించారు. ప్రచార వాహనం తిరగడానికి వీల్లేదంటూ, తిరిగితే కాల్చేస్తామంటూ బెదిరింపులకు దిగారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ప్రచారం చేసుకునే హక్కును రా జ్యాంగం కలిప్పించింది. అలాంటి హక్కులకు భంగం కలిగించడం రాజ్యాంగ విరుద్ధమని పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో టీడీపీ నాయకులు ఇలా వైఎస్సార్ సీపీ అభ్యర్థులను బెదిరించడం సరైన పద్ధతి కాదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి టీడీపీ నాయకుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే లా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో టీడీపీ నేతల చిత్రాలు, పేర్లు

కొల్లూరు: ఎన్నికల కోడ్ అమలులో అధికారుల 'పచ్చ' పాత ధోరణి తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. రెడ్‌బుక్ రాజ్యాంగంలో పనిచేస్తున్న అధికారులు... టీడీపీ నాయకుల చిత్రాలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధుల పేర్లతో ఉన్న శిలాఫలకాలు, సిమెంట్ బల్లలు ప్రభుత్వ కార్యాలయాల చెంతనే ఉన్నా పట్టించుకోనట్లు వ్యవహరిస్తూ ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. అధికారుల వ్యవహారశైలిని గమనిస్తున్న ప్రజలు... కోడ్ అమలులో అధికారులకు 'పచ్చ' కామెర్లు కమ్మాయంటూ విమర్శిస్తున్నారు. మండలంలోని ఓ ఎంపీటీసీ స్థానానికి టీడీపీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి కుమారుడు సెక్రటరీగా పనిచేస్తున్న తడికలపూడి పంచాయతీ కార్యాలయంలో పసుపు రంగులో ఉన్న సిమెంట్ బల్లలపై టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచి పేర్లు ఉన్నప్పటికీ వాటిని తొలగించలేదు. అదేవిధంగా పోతార్లంక స్వర్ణ కార్యాలయానికి ఎదురుగా పట్టుమని పది మీటర్ల దూరం కూడా లేకుండా టీడీపీ జెండా దిమ్మపై ఆ పార్టీ గుర్తులు, శిలాఫలకంపై ఎమ్మెల్యే ఆనందబాబు చిత్రం, ఇతర ప్రజాప్రతినిధుల పేర్లు ఉండటం అధికారుల నిర్లక్ష్య ధోరణిని ఎండగడుతోంది. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని పలు రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.




తడికలపూడి పంచాయతీ కార్యాలయంలో సిమెంట్ బల్లలపై మాజీ సర్పంచి పేర్లు



టీడీపీ గూండాలు అడ్డుకున్న వైఎస్సార్ సీపీ ప్రచార వాహనం



ఆటో డ్రైవర్‌ను బెదిరించిన వ్యక్తి



ఎమ్మెల్యే ఆనందబాబు చిత్రం, ప్రజాప్రతినిధుల పేర్లతో శిలాఫలకం

టీడీపీ ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగి



పెద్దపల్లిలో టీడీపీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నాంచారయ్య

సాక్షి నెట్‌వర్క్: ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీలకు అతీతంగా విధులు నిర్వహించాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా ఓ ప్రభుత్వ ఉద్యోగి మాత్రం తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో బహిరంగంగా పాల్గొంటున్నారనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. రేపల్లె నియోజకవర్గం నగరం మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన బెల్లంకొండ నాంచారయ్య పశుసంవర్థక శాఖలో రేపల్లె సహాయ సంచాలకుడిగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి గ్రామంతో పాటు మండలంలో జరిగే టీడీపీ ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాల్లో బహిరంగంగా పాల్గొనడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే రాజకీయ తటస్థత, సర్వీసు నిబంధనలను పాటించాల్సిన బాధ్యత లేదా? అంటూ ప్రజాసంఘాల ప్రతినిధులు నిలదీస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, రాజకీయ ప్రచారంలో పాల్గొంటున్నారనే ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపించాలని స్థానికులు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత ఉద్యోగిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

రాంగ్‌రూట్ ప్రయాణం

- నిండు ప్రాణం బలి
- బొల్లాపల్లి వద్ద కారు రూపంలో దూసుకొచ్చిన మృత్యువు
- ఎక్స్‌ఎల్ వాహనాన్ని కారు ఢీకొట్టడంతో దుర్ఘటన



ప్రమాదంలో మృతి చెందిన పెద్ద మోహన్‌రావు

మార్టూరు(యద్దనపూడి): మండల పరిధిలోని 16వ జాతీయ రహదారిపై బొల్లాపల్లి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. హైవే మొబైల్ సిబ్బంది నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మార్టూరు విజయనగర్ కాలనీకి చెందిన బొల్లాపల్లి పెద్ద మోహన్‌రావు(55) శనివారం తన ఎక్స్‌ఎల్ వాహనంపై బొల్లాపల్లి నుంచి మార్టూరు వైపు రాంగ్‌రూట్‌లో వస్తుండగా గుంటూరు వైపు నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న ఓ కారు మోహన్‌రావు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ఘటనకు బైక్‌పై వెళ్తున్న మోహన్‌రావు ఎగిరి రోడ్డుపై పడ్డాడు. ఈ ఘటనలో బైకు నుజ్జునుజ్జు కాగా తీవ్ర గాయాలై అక్కడిక్కడే మోహన్‌రావు తుదిశ్వాశ విడిచాడు. రక్తపు మడుగులో విలవిల్లాడుతూ మోహన్‌రావు ప్రాణాలు కోల్పోయిన తీరు స్థానికులను కలిచి వేసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా సరిచేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇండియన్ బ్యాంక్ ALLAHABAD
రేపల్లె బ్రాంచి
పి.జి.నెం.3, 5.30-11, బ్యాంక్ వీధి, రేపల్లె గుంటూరు. ఫోన్: 08648-222031, 9912223840.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

APPENDIX- IV-A (రూల్ 8 (6)/9(1)" కి గా నిబంధనతో చూపట) (ఏది వర్తిస్తుందో అలాగే చూడగలరు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/9(1) (ఏది వర్తిస్తుందో అలాగే చూడగలరు)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూర్డ్ క్రెడిటార్స్ ఇండియన్ బ్యాంక్, రేపల్లె బ్రాంచి వారికి మెస్సర్స్ శ్రీనివాస స్టీల్స్, ప్రొప్రయిటర్ శ్రీ ఘంటా శ్రీనివాస రావు (మరణించారు), శ్రీమతి ఘంటా అనసూయ (హామీదారు), శ్రీ ఘంటా ఫణి కుమార్ (చట్టరిత్య వారసులు), తండ్రి: శ్రీ ఘంటా శ్రీనివాస రావు (లేట్), శ్రీమతి ఘంటా దివ్య శ్రీ (చట్టరిత్య వారసులు), తండ్రి: శ్రీ ఘంటా శ్రీనివాస రావు (లేట్) వారు ది. 31-10-2026 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.1,65,27,242/- (అక్షరాలా ఒక్క కోటి అరవై ఐదు లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, రేపల్లె బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే భౌతికంగా/నిర్మాణాత్మకంగా స్వాధీనత (ఏది వర్తిస్తే అది) పరచుకోబడిన బ్యాంక్ తనఖా / ఆధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది. 20.11.2026 న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఇందుమూలముగా సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు

తాకట్టు పెట్టిన ఆస్తులు : డాక్యుమెంట్ నెం: (4323/2017) కు సంబంధించినవి
ఆస్తి-1: బాపట్ల జిల్లా, రేపల్లె సబ్ జిల్లా, రేపల్లె మండలం, పేటేరు గ్రామ పంచాయతీ, పేటేరు గ్రామం, డాక్యుమెంట్ నెం. 2865/2010, డి.నెం.7-129, డి.నెం.313/4, 313/14 లో 454.30 చదరపు గజాలు విస్తీర్ణం, డోర్ నెం. 8-1, వాణిజ్య స్థలం యొక్క మెయిన్ రోడ్డు శ్రీమతి ఘంటా అనసూయ, భర్త: లేట్ జి శ్రీనివాస రావు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ఎన్. సుశీల మరియు ఇతరుల యొక్క భూమి-45'-03", **దక్షిణం:** జి. అనసూయ గారి భూమి-79'-00", **పడమర:** జాయింట్ గల్లీ & ఎ. వెంకట స్వామి & ఇతరుల భూమి-58'-09", **ఉత్తరం:** కొల్లూరు సుబ్బారావు & ఇతరుల భూమి-79'-00".
ఆస్తి-2: బాపట్ల జిల్లా, రేపల్లె సబ్ జిల్లా, రేపల్లె మండలం, పేటేరు గ్రామ పంచాయతీ, పేటేరు గ్రామం, డాక్యుమెంట్ నెం. 5866/2010, డి.నెం. 313/5 194 చదరపు గజాలు విస్తీర్ణం, డోర్ నెం. 8-1, వాణిజ్య స్థలం/ఖాళీ స్థలం యొక్క మెయిన్ రోడ్డు శ్రీమతి ఘంటా అనసూయ, భర్త: లేట్ జి శ్రీనివాస రావు గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ఆర్ & బి రోడ్డు 29'-00", **దక్షిణం:** జి. నాగేశ్వర రావు గారి భూమి-63"-03', **పడమర:** జి. అనసూయ గారి భూమి-30'-00", **ఉత్తరం:** జి. అనసూయ గారి భూమి 55'-00".

ఆస్తి పై తాకట్టు ఋణభారాలు : లేవు	రిజర్వు ధర: రూ. 70,10,000/-
ధరావత్తు : రూ.7,01,000/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-
ఈ-వేలం తేది & సమయం : 20.11.2026 - ఉ. 10 గం. నుండి సా. 4 గం.ల వరకు	
ప్రాపర్టీ ఐడి.నెం: IDIB896676793	

బిడ్డరు దారులు సంబంధిత ఈ-వేలం సర్వీసు ప్రొవైడర్ PSB Alliance Pvt. Ltd. వారి వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించగలరు. ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి, సాంకేతిక సహాయం కోసం దయచేసి 82912 20220కి కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి, బయానా స్థితిని తెలుసుకొనుటకు support.baanknet@psballiance.com. కు ఇమెయిల్ లో సంప్రదించగలరు.
ఆస్తి వివరాలు మరియు ఆస్తికి సంబంధించిన ఫోటోలు మరియు వేలం నియమ నిబంధనలు కొరకు https://baanknet.com మరియు పోర్టల్‌కు సంబంధించిన వివరణల కొరకు దయచేసి PSB Alliance Pvt. Ltd. ను సంప్రదించండి. కాంటాక్ట్ నెం: 8291220220.
బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన పైన తెలుపబడిన ఐడి నెంబర్లు ఉపయోగించి వెబ్‌సైట్ https://baanknet.com నందు సంప్రదించగలరు.
తేది: 31.10.2026 ప్రదేశము: రేపల్లె — అధీకృత అధికారి ఇండియన్ బ్యాంక్

బాపట్లలో రాజుకున్న రాజకీయ వేడి

- కౌన్సిలర్ ఆశావహుల్లో అంతులేని ఆందోళన
- వార్డుల పునర్విభజనపై వీడని వివాదం
- అభ్యంతరాల వెల్లువ.. రిజర్వేషన్లపై మొదలైన గుబులు



మున్సిపల్ కార్యాలయం

బాపట్ల: బాపట్ల మున్సిపాలిటీలో వార్డుల పునర్విభజన వ్యవహారం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. గతంలో 34గా ఉన్న వార్డులను 44గా పునర్విభజన చేశారు. ఇది కౌన్సిలర్‌గా బరిలోకి దిగాలని ఎన్నో ఆశలు పెట్టుకున్న వారికి ఊహించని షాక్ ఇచ్చింది. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తమకు అనుకూలమైన వార్డుల్లో పోటీ చేసేందుకు ఇప్పటి నుంచే వ్యూహాలు సిద్ధం చేసుకుంటుండగా, మారుతున్న వార్డుల సరిహద్దులు వారి రాజకీయ లెక్కలను తలకిందులు చేస్తున్నాయి.

ఆశలపై పునర్విభజన నీళ్లు

ఏళ్లుగా తమకు పట్టున్న ప్రాంతాల్లో ప్రజలతో సంబంధాలు కొనసాగిస్తూ, ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధమవుతున్న ఆశావహులకు వార్డుల పునర్విభజన పెద్ద అడ్డంకిగా మారింది. తమకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలు వేరే వార్డుల్లో కలవడం, వార్డుల స్వరూపం మారిపోవడంతో ఎక్కడి నుంచి పోటీ చేయాలో తెలియక పలువురు నాయకులు అయోమయంలో పడిపోయారు. ఇప్పటివరకు వేసుకున్న రాజకీయ ప్రణాళికలన్నీ ఒక్కసారిగా మారిపోవడంతో తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

రిజర్వేషన్లతో మరింత గుబులు

వార్డుల పునర్విభజనతోనే తలలు పట్టుకుంటున్న ఆశావహులకు రిజర్వేషన్ల ప్రక్రియ మరో పరీక్షగా మారనుంది. వార్డుల ఖరారు అనంతరం వెలువడే రిజర్వేషన్లు తమ రాజకీయ భవిష్యత్తును పూర్తిగా మార్చేస్తాయేమోనన్న ఆందోళన వారిలో నెలకొంది. తమకు అనుకూలమైన వార్డు దక్కినా, రిజర్వేషన్ కలిసిరాకపోతే పోటీ చేసే అవకాశం చేజారుతుందనే భయం వారిని వెంటాడుతోంది.

అభ్యంతరాల వెల్లువ

మరోవైపు, వార్డుల పునర్విభజనపై స్థానికులు, వివిధ రాజకీయ పార్టీల నాయకుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. తమ ప్రాంతాలను ఏ వార్డులో కలిపారనే అంశంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, పునర్విభజనలో న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నారు. అభ్యంతరాల స్వీకరణ, వాటిపై స్పష్టత వంటి అంశాలతో ప్రక్రియపై ఉత్కంఠ కొనసాగుతోంది.

ఎప్పుడు తేలుస్తారో...


మున్సిపల్ ఎన్నికలపై ఆశలు పెట్టుకున్న ఆశావహులు అధికారుల నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారులో జాప్యం కొనసాగితే ఎన్నికల సన్నద్ధతకు ఇబ్బందులు తప్పవని అంటున్నారు. అధికారులు ఇకనైనా అభ్యంతరాలపై స్పష్టతనిచ్చి, వార్డులు, రిజర్వేషన్ల ప్రక్రియను పారదర్శకంగా, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు. మొత్తానికి, బాపట్ల మున్సిపాలిటీలో ఎన్నికల సందడి మొదలుకాక ముందే వార్డుల పునర్విభజన వ్యవహారం రాజకీయంగా వేడి పుట్టిస్తోంది. ఒకవైపు పదవిపై ఆశలు.. మరోవైపు వార్డుల మార్పులు.. ఇంకోవైపు రిజర్వేషన్ల భయం.. వెరసి కౌన్సిలర్ ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. చివరకు ఎవరి రాజకీయ ఆశలు నెరవేరుతాయో.. ఎవరి ఆశలపై రిజర్వేషన్లు నీళ్లు చల్లుతాయోనని రాజకీయ వర్గాల్లో చర్చలు జోరుగా సాగుతున్నాయి.

సుప్రీం ఆదేశాలు సక్రమంగా అమలు చేయండి

గుంటూరు ఎడ్యుకేషన్: స్థానిక ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీసీ ఫుటేజీని భద్రపరచాలని సుప్రీంకోర్టు జారీ చేసిన కీలక ఆదేశాలను జిల్లా కలెక్టర్లు, పోలీసు యంత్రాంగం సక్రమంగా అమలు చేయాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు(జోన్-3) పోలూరి వెంకటరెడ్డి పేర్కొన్నారు. శనివారం అరండల్‌పేటలోని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ కార్యాలయంలో పోలూరి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ కింది స్థాయి అధికారులు, పోలీసులు సుప్రీంకోర్టు ఆదేశాలను తూ.చా. తప్పకుండా పాటించేలా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని, ఆదేశాలను ఉల్లంఘించే అధికారులపై కోర్టు ధిక్కా రం కింద కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశా రు. మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ముగిసే వరకు ప్రతి పోలింగ్ బూత్‌లో సీసీటీవీ, వీడియోగ్రఫీ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా నామినేషన్ల ప్రక్రియ జరగాల్సి ఉన్న ప్రాంతాల్లో రిటర్నింగ్ అధికారులు సీసీ ఫుటేజ్, వీడియోగ్రఫీని ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు వాటిని భద్రపరచాలని సూచించారు. ప్రతి ఎన్నికల అధికారి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించి, ప్రతి ఓటరుకు, పోటీ చేసిన ప్రతి అభ్యర్థికి ఆయా ఫుటేజ్ అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలతో పాటు ఎన్నికల అనంతరం స్ట్రాంగ్ రూముల వద్ద సీసీ ఫుటేజ్ ఏర్పాటు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపుతో పాటు స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేసే సమయంలో సీసీ ఫుటేజ్, వీడియోగ్రఫీ ఏర్పాటు చేయాలని కోరారు. ఓట్ల లెక్కింపు అనంతరం ఎన్నికల పిటిషన్లు ఫైల్ చేయటం కోసం ఇచ్చిన గడువు ముగిసే వరకు ప్రతి అంశాన్ని వీడియోగ్రఫీ ద్వారా భద్రపరిచి ఉంచాలన్నారు. ఎక్కడైనా కేసు దాఖలైతే కోర్టులో కేసు తేలే వరకు సీసీ ఫుటేజీ భద్రపరచాలన్నారు. ఎన్నికల ట్రిబ్యునల్ కోరినప్పుడు సంబంధిత వీడియో ఫుటేజీని అందించాల్సి ఉన్న వాస్తవాన్ని గుర్తెరగాలని ఆయన సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి అధికారులంతా ప్రజాసామాన్ని కాపాడాలని కోరా రు. స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు తీసుకుని, అభ్యర్థులు నిరాటంకంగా నామినేషన్లు వేసేందుకు వీలుగా తగిన పోలీసు బందోబస్తు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

యువకుడు అనుమానాస్పద మృతి

స్నేహితుల మధ్య వివాదమే కారణమా?



మృతుడు గుర్రం నరసింహస్వామి

మంగళగిరి రూరల్: మంగళగిరి మండలం నవులూరు ఎన్టీఆర్ కాలనీలో గుర్రం నరసింహస్వామి (27) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. స్నేహితులతో కలిసి శుక్రవారం రాత్రి బయటకు వెళ్లిన యువకుడు తీవ్ర గాయాలతో ఇంటికి చేరి, శనివారం ఆసుపత్రిలో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. మృతుడి తల్లి తెలిపిన వివరాల ప్రకారం.. నరసింహస్వామికి స్నేహితులతో కలిసి మద్యం సేవించే అలవాటు ఉంది. గతరాత్రి స్నేహితులు అతడిని తమ వెంట తీసుకెళ్లి, కొంత సమయం తరువాత తీవ్ర గాయాలైన స్థితిలో ఇంటి వద్ద వదిలి వెళ్లారు. ఇంటి నుంచి వెళ్లేటప్పుడు వేసుకున్న దుస్తులు కాకుండా వేరే దుస్తుల్లో ఉండటంతో ఏమైందని ప్రశ్నించగా బురదలో కింద పడిపోయాయని దుస్తులు మార్చామని తెలిపారు. రాత్రి సమయంలో శరీరం వేడిగా ఉండటాన్ని గమనించి వెళ్లి చూడగా, అతడు స్పృహలో లేకుండా ఉన్నాడు. ఒంటినిండా తీవ్రమైన గాయాలు ఉన్నాయి. ఉదయం మంగళగిరి ఎన్నారై ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. తన కుమారుడి మృతికి అతడి స్నేహితులే కారణమని ఆరోపిస్తూ, నమ్మకంగా తీసుకెళ్లి గాయాలపాలు చేసి ఇంటి వద్ద వదిలివెళ్లిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. నరసింహస్వామి సీసీ కెమెరాల ఏర్పాటు, మరమ్మతుల పనులు చేస్తూ జీవనం సాగించేవాడని తెలిపారు. సమాచారం అందుకున్న మంగళగిరి రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. యువకుడి మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువకుల మధ్య వివాదానికి మద్యం, గంజాయి వినియోగం కారణమై ఉండవచ్చని స్థానికంగా పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

దూరవిద్య టెన్త్, ఇంటర్‌లో ప్రవేశానికి గడువు పొడిగింపు

గుంటూరు ఎడ్యుకేషన్: ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ (ఏపీఓఎస్ఎస్) ఆధ్వర్యంలో దూరవిద్య టెన్త్, ఇంటర్‌లో ప్రవేశానికి ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఫీజు చెల్లించేందుకు గడువును ఈనెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీమ్ బాషా శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చదువు మధ్యలో నిలిపివేసిన, వివిధ కారణాలతో పాఠశాల విద్యను కొనసాగించలేకపోయిన అభ్యర్థులతో పాటు గతంలో టెన్త్, ఇంటర్‌లో ఉత్తీర్ణులు కాలేకపోయిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో అర్హులైన అభ్యర్థులు సమీపంలోని ఏపీఓఎస్ఎస్ గుర్తింపు పొందిన స్టడీ సెంటర్ ద్వారా నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేయాలని తెలిపారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education
B.Sc., Nursing
Govt. / Convenor Quota Seat కు Inter Bi.PC Group తో AP EAPCET పాసైన వారు అర్హులు. స్కాలర్ షిప్ వచ్చును.
సంప్ర: 9848129500

PARAMEDICAL COURSE
■ 2026-2027 విద్యా సంవత్సరమునకు DMLT Course, DMRT, DOA, D.Anaes, D.Dialysis, Inter MLT, MPHW (F) కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇనిస్టిట్యూట్, విజయవాడ. ✆ 98482 42880 [B-385]

Real Estate

FLAT FOR SALE
■ గుంటూరు, విద్యానగర్ 1/9, కొమ్మినేని నగర్ లో అన్ని సదుపాయాలతో 2,980 sft. లగ్జరీ ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్స్ (5 ఫ్లోర్స్. 1 ఫ్లోర్ కి 1 ఫ్లాట్) అమ్మబడును. 1st & 3rd ఫ్లోర్స్ లో 2 ఫ్లాట్స్ మాత్రమే కలవు. ✆ 9848446754 [G-179]

HOUSE FOR SALE
■ గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్ విజయ డిజిటల్ ఎదురు, బాలాజీనగర్ 7వలైను, 125 చ।।గ।। నార్త్ ఫేస్ G+1 ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును ✆ 9182665060 [G-802682]
■ పాతగుంటూరు జెండాచెట్టు ప్రక్కన రెడ్డి వీధిలో ఉత్తరం ఫేస్ 2 పోర్షన్స్ కార్నర్ బిల్డింగ్ మొత్తము 204 గజాలు(లేదా)సగము 1 పోర్షన్ 102 గజాలు అమ్మబడును.స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 99855 04748 [G-802777]
■ పెదకాకాని, శివాలయం ఎదురు రోడ్డులో 150 గజాల మూడు అంతస్తుల ఇల్లు అమ్మకం. VVIT యూనివర్సిటీ దగ్గరలో. Cell : 9885166397 [HA-11060]

LEASE / RENT
■ గుంటూరు, ఇన్నర్ రింగ్‌రోడ్డు, శ్రీరామ్ నగర్ 11వ లైన్, తూర్పు ఫేసింగ్ లో (మెయిన్‌రోడ్ నుండి 3వ బిట్) అన్ని సౌకర్యాలు కలిగిన 5 అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ (ఈచ్ ఫ్లోర్ 3000 sft) లీజు/ అద్దెకు ఇవ్వబడును. రెడీ టు ఆక్యుపై) 9848446754, 9030777989 [G-180]

OLD BUILDING
■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగల గొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర ।। 9703290782, 9700442419 [G-640]

PLOT FOR SALE
■ గుంటూరు శ్యామలానగర్ 4/1, బిల్డింగ్స్ మధ్య ఫ్లోరింగ్ చేసి నిర్మాణమునకు సిద్ధంగా ఉన్న 25×45 కొలతలు గల 125చ।।గ।। ఉత్తరం ఫేసింగ్ స్థలం క్లియర్ టైటిల్‌తో అమ్మకానికి కలదు. 9441080939 [G-779374]
■ చిలకలూరిపేట మున్సిపాలిటీ లిమిట్స్ 1 కి.మీ దూరంలో కొత్తగా వేస్తున్న 4లైన్ల హైవేకు ప్రక్కన, గజం కేవలం 6900/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ కలదు. సంప్ర।। 98495 22257 [G-631]

Wanted
■ మా ఆఫీస్ నందు వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అ:10th, జీతం : 9K + ఇన్సెంటివ్స్. T: 8:30AM - 2:30 PM. సంప్ర।। ✆ 80969 72384 [G-803032]
■ తెనాలిలోని ప్రముఖ ఎలక్ట్రికల్ & పెయింట్స్ హార్డ్‌వేర్ షాప్ నందు పనిచేయుటకు జెంట్స్/ లేడీగుమస్తా కావలెను.చదువు లేకున్నా పర్వాలేదు మంచిజీతం. ✆ 8639445198, 8639636655 [G-820951]
■ తెనాలి ప్రముఖ నోటరీ ఆఫీస్ నందు పని చేయుటకు తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్ అనుభవం గల DTP ఆపరేటర్ కావలెను. సంప్ర।। 9704636319 [G-820952]

■ గుంటూరు సిటీలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు Tally అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను. ✆7989281127 [G-404]
■ గుంటూరు సిటీలో ప్రముఖ అపార్ట్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పని చేయుటకు అనుభవం కలిగిన సైట్ సూపర్‌వైజర్స్/ ఇంజనీర్స్ కావలెను. ✆9666618459 [G-403]
■ Wanted Math's and Computer teachers at Piduguralla School. Send Resume to Whatsapp No: 9441915715, 6302585218 [G-820055]
■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో టీమ్ రిక్రూట్ చేయుటకు మేనేజర్స్ కావలెను. అన్‌రోల్ జాబ్ 30k + ఇన్సెంటివ్ వర్క్ ఫ్రమ్ హోమ్ సంప్ర।। 9949839400, 9032592584 [G-637]
■ గుంటూరు కొరిటెపాడు హనుమయ్యనగర్ రోడ్, వినాయకుడి గుడి దగ్గర సిరి స్వీట్స్ షాపునందు సేల్స్‌గర్ల్స్ కావలెను. జీతం: 12-18K. సంప్ర।। 93471 66699 [G-802778]
■ Wanted Unloaders, Age: 18 to 45, Good Salary + 8 hrs Duty + ESIC + EPF + 4 W/o's, Free Job ✆ 7396128206, 9100028528 [G-492]
■ శ్రీ లక్ష్మీ సర్జికల్స్ నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ & బాయ్స్ కావలెను. వర్క్ టైమ్: 9AM-9PM. సంప్ర।। మెడికల్ కాంప్లెక్స్, కొత్తపేట, గుంటూరు ✆ 91105 68544, 82472 85944 [G-802783]
■ ప్రముఖ కళాశాలలో అడ్మిషన్ల కోసం ఈ క్రింది నియోజక వర్గాలకు సంబంధించిన వివిధ మండలాల్లో అడ్మిషన్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మాచర్ల, గురజాల, నరసరావుపేట, వినుకొండ, దర్శి, మార్కాపురం, యర్రగొండపాలెం మరియు గిద్దలూరు ప్రాంతాల అభ్యర్థులు సంప్రదించవచ్చు. ఇంటర్మీడియట్ లేదా ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులు. సొంత ద్విచక్ర వాహనం తప్పనిసరి. గతంలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేయించిన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. నెలకు 20,000 జీతంతో పాటు ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్ అందించబడును. ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే సంప్ర నెంబర్స్ 9603697301, 8121258284 [G-779375]

■ ITI / డిప్లొమా/ డిగ్రీ (ఎలక్ట్రానిక్స్) కోర్స్ చేసిన వారికి అవకాశం. CC TV Camera Installation and Servicing, Audio Systems Maintenanceలో అనుభవం ఉన్నవారికి ఉద్యోగాలు కలవు. వివరాలు కోసం సంప్రదించండి. ఫోన్ నెంబర్: 87126 25322 [G-7053]
■ విజయవాడ మరియు పరిసర ప్రాంతాలలో ఇంటివద్దనే పేషెంట్లను / పెద్దవారిని, చూసుకొనుటకు ట్రైన్ నర్సులు (25 వేలు) కేర్ టేకర్స్ (20 వేలు) + భోజనం + సపరేట్ రూమ్ ✆ వాట్సప్ / కాల్ 91608 35559 / 97018 57559 [B-376]
■ ప్రముఖ బ్యాంకింగ్ రికవరీ ఏజెన్సీ గుంటూరులో చేయుటకు Experienced Collection Field Executives కావలెను (Sal 15K-22K) +Inc. ✆ 82475 64550 [B-803488]
■ రామకృష్ణ ఓల్డ్ హోం : VJA ఇంట్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు వంట / ఇంటి పనికి వర్కర్స్ కావలెను. భోజనం + వసతి + జీతం. 16-18 వేలు. ఏజెంట్ల కమీషన్ 5,000 ✆ 95420 47788, 82475 00574. [B-1321949]

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Scanned with OKEN Scanner